'గ్లోబల్ హిందూ ఫెడరేషన్' యాప్ ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 28(నమస్తే తెలంగాణ): ఛత్రపతి శివాజీ మహరాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సీడీ చవాన్ ఆధ్వర్యంలో రూపొందించిన 'గ్లోబల్ హిందూ ఫెడరేషన్' యాప్‌ను త్రిదండి చిన జీయర్ స్వామి హైదరాబాద్‌లో శనివారం ప్రారంభించారు. దేవాలయాలు, సంస్థలు, వ్యక్తులను కలుపుతూ హిందూ సమాజాన్ని బలోపేతం చేసే ఉద్దేశంతోనే యాప్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME కుషాయిగూడ శాఖ, కుషాయిగూడ, సికింద్రాబాద్.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
SARFAESI చట్టం, 2002లోని రూల్ 8(1) క్రింద

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME కుషాయిగూడ శాఖ** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత మరియు గ్యారంటార్: మెసర్స్ SVR బ్రిక్స్ ఇండస్ట్రీ (రుణగ్రహీత), దాని భాగస్వాములచే ప్రాతినిధ్యం వహించబడుతోంది,** 3-5, కండ్లకుంట తండా, వాటర్ ట్యాంక్ సమీపాన, బొల్లెపల్లి పోస్ట్, సురేపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508 285, **2) శ్రీమతి గుగులోత్ వరలక్ష్మి (గ్యారంటార్), భర్త: గుగులోత్ ప్రకాశ్,** ఇం.నెం. 3-11/1, కండ్లకుంట తండా, వాటర్ ట్యాంక్ సమీపాన, బొల్లెపల్లి పోస్ట్, సురేపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508 285, **3) శ్రీమతి గుగులోత్ సుజాత (గ్యారంటార్), భర్త: గుగులోత్ గోవర్ధన్,** ఇం.నెం. 3-11/1, కండ్లకుంట తండా, వాటర్ ట్యాంక్ సమీపాన, బొల్లెపల్లి పోస్ట్, సురేపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508 285, **4) శ్రీమతి గుగులోత్ లచ్చిరాం (గ్యారంటార్), తండ్రి: గుగులోత్ రగ్య,** ఇం.నెం. 3-11/1, కండ్లకుంట తండా, వాటర్ ట్యాంక్ సమీపాన, బొల్లెపల్లి పోస్ట్, సురేపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508 285 వారికి **18-07-2024 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **17-07-2024 నాటికి రూ. 1,02,66,100/- (ఒక కోటి రెండు లక్షల అరవై ఆరు వేల ఒక వంద రూపాయలు మాత్రమే)** + 18-07-2024 నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలు మరియు ఖర్చులను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీత/గ్యారంటార్లు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) సెక్షన్ క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **25 సెప్టెంబర్, 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **23-09-2024 నాటికి రూ. 1,06,37,111/- (ఒక కోటి ఆరు లక్షల ముప్పై ఏడు వేల ఒక వంద పదకొండు రూపాయలు మాత్రమే)** మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME కుషాయిగూడ శాఖ** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది. మీరు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలగు వాటితోసహా పైన తెలిపిన మొత్తంపై 23-09-2024 నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీని చెల్లించవలెను.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు రుణగ్రహీత/గ్యారంటార్లకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరణ

సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6585/2019, తేదీ: 01-07-2019 ప్రకారం, **శ్రీ గుగులోత్ లచ్చిరాం, తండ్రి: గుగులోత్ రగ్యకు చెందిన,** 150 చ.గజాల విస్తీర్ణం, NFC నగర్, ఘట్‌కేసర్ గ్రామం మరియు మున్సిపాలిటీ, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-501 301 వద్దగల, సర్వే నెం. 179పి, బ్లాక్ ''బి'', ప్లాట్ నెం. 253పి & 254పిపై 14-253పి/ఎ1 కలిగిన నివాస ఇల్లు మరియు భూమి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 253పార్ట్, **తూర్పు:** ప్లాట్ నెం. 265 పార్ట్ మరియు 266 పార్ట్, **దక్షిణం:** ప్లాట్ నెం. 254 పార్ట్, **పడమర:** 33 అడుగుల వెడల్పు రోడ్.

తేది: 25-09-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME కుషాయిగూడ శాఖ.

ఓ వైపు పైప్‌లైన్ పనులు.. మరోవైపు మండపం

ప్రత్యామ్నాయం చూపకుండా ట్రాఫిక్ మళ్లింపు
రోడ్డుపై బారికేడ్లు.. ఎటు వెళ్లాలో తెలియక వాహనదారుల ఇక్కట్లు
చోద్యం చూస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ముషీరాబాద్, సెప్టెంబర్ 28: ఒక వైపు పైపులైన్ పనులు.. మరోవైపు రోడ్డుపై అమ్మవారి మండపం, బారికేడ్ల ఏర్పాటుతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎటు వైపువెళ్లాలో తెలియని తికమకపడుతున్నారు. రాంనగర్ వీఎస్‌టీ వద్ద వరదనీటి పైపులైన్ పనులు జరుగుతుండటంతో గత నాలుగు రోజులుగా ట్రాఫిక్‌ను మళ్లించారు. అయితే.. ట్రాఫిక్ పోలీసులు రాంనగర్ వైపు వెళ్లడానికి బారికేడ్లు ఏర్పాటు చేసి.. నాగమయ్యకుంట వైపు ట్రాఫిక్ రాకుండా బారికేడ్ అడ్డుపెట్టారు. దీంతో ట్రాఫిక్ గందరగోళంగా మారింది. నాగమయ్యకుంట రోడ్డు మూలమీద దుర్గాదేవి అమ్మవారి మండపాన్ని అనుమతి లేకుండా ఏర్పాటు చేయడంతో రాంనగర్ నుంచి స్టీల్ బ్రిడ్జి ఎక్కడానికి దారిలేదు.. బ్రిడ్జి దిగి రాంనగర్ వెళ్లాలన్నా దారిలేదు.. మొన్నటివరకు వినాయక విగ్రహాలతో రోడ్డును బ్లాక్ చేసి.. ఇప్పుడు అమ్మవారి మండపం ఏర్పాటుతో అక్కడి నుంచి వెళ్లడానికి దారిలేకుండా చేస్తున్నారని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. అయితే.. ట్రాఫిక్ కానిస్టేబుళ్లు మండప నిర్వాహకులకు చెప్పినా వారు వినడంలేదని సమాచారం. దీంతో పార్శిగుట్ట, రాంనగర్, లలితా నగర్, అడిక్‌మెట్ ప్రాంతాల ప్రజలు నాగమయ్య కుంట నాలా రోడ్డు మీదుగా స్టీల్ బ్రిడ్జి ఎక్కడానికి, దిగిన వారికి దారిలేకుండా పోయింది. దీంతో విద్యానగర్ మెయిన్ రోడ్డు మీద నుంచి చుట్టూ తిరిగి రాంనగర్‌కు వెళ్లాల్సివస్తుందని వాహనదారులు వాపోతున్నారు. స్టీల్ బ్రిడ్జి మీదుగా రాంనగర్ వెళ్లడానికి వీలులేకుండా నాగమయ్యకుంట మూల రోడ్డుపై అమ్మవారి మండపం ఏర్పాటు చేయగా, ట్రాఫిక్ పోలీసులు బారికేడ్‌ను అడ్డుగా పెట్టారు. దీంతో వాహనదారులు ఎటువెళ్లాలో తెలియక ఇబ్బందిపడుతున్నారు. స్టీల్ బ్రిడ్జి నిర్మాణ సమయంలో నాగమయ్యకుంట బస్తీ రోడ్డు ఎడమవైపునకు దారి ఏర్పాటు చేశారు. కానీ ఇప్పుడు ఆ రోడ్డుపై అమ్మవారి మండపాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు స్పందించి వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా నాగమయ్యకుంట రోడ్డుపై మండపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

జరుగుతున్న వరదనీటి పైపులైన్ పనులు

నాగమయ్యకుంట రోడ్డుపై ఏర్పాటు చేసిన మండపం

ట్రాన్స్‌ఫర్ చేస్తానని నమ్మించి డబ్బుతో పరార్..

వెంగళరావునగర్,సెప్టెంబర్ 28 : ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేయడానికి వెళ్లిన ఓ వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తి బురిడీ కొట్టించాడు. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేస్తానని చెప్పి డబ్బులు తీసుకుని పరారయ్యాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...రహ్మత్ నగర్‌కు చెందిన దశరథ్ సింగ్.. శనివారం తన సోదరుడి అకౌంట్‌లో డబ్బులు వేసేందుకు మధురానగర్ మెట్రో స్టేషన్ ఎదురుగా ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంకు వెళ్లాడు. అక్కడ లైన్‌లో నిలబడి ఉండగా గుర్తు తెలియనివ్యక్తి వచ్చి ఏటీఎం నుంచి డబ్బులు రావడం లేదని..తనకు రూ.35 వేలు ఇస్తే ..ఆన్‌లైన్ ద్వారా మీ అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తానని నమ్మించాడు. నిజమేనని నమ్మిన దశరథ్ సింగ్ ..అతడికి డబ్బిచ్చాడు. అయితే గుర్తు తెలియని వ్యక్తి అకౌంట్‌లో జమ అయినట్టుగా ఓ మెసేజ్ కూడా పంపించగా.. దశరథ్ అకౌంట్‌కు మాత్రం డబ్బు రాలేదు. టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల మెసేజ్ రాలేదని..త్వరలోనే అప్‌డేట్ అవుతుందని నమ్మించి వెళ్లిపోయాడు. ఎంతసేపైనా డబ్బు అకౌంట్‌లో జమ కాకపోవడంతో మోసపోయానని గుర్తించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తక్కువ ధరకు ఫ్రిడ్జి ఇప్పిస్తానని మోసం

వెంగళరావునగర్, సెప్టెంబర్ 28: తక్కువ ధరకు ఫ్రిడ్జి ఇప్పిస్తానని నమ్మించి.. మోసగించిన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కార్మికనగర్‌కు చెందిన ఎం.సాబన్న బ్యాండ్ నిర్వహిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తి షాప్ వద్దకు వచ్చి.. తన పేరు రెడ్డి అని.. తన యజమాని కుమార్తె వివాహం అక్టోబర్ 1న జరగనున్నదని..జూబ్లీహిల్స్‌లో జరగాల్సిన పెండ్లికి బ్యాండ్ మేళం కావాలని కోరాడు. అందుకు రూ.18 వేలు అవుతుందని చెప్పగా..అందుకు అతను అంగీకరించాడు. అనంతరం తమ యజమాని ఓ డబుల్ డోర్ ఫ్రిడ్జి కొనుగోలు చేశారని, అది వారికి నచ్చలేదని.. తక్కువ ధరకు రూ.12 వేలకే ఇప్పిస్తానని నమ్మించాడు. అతని మాటలు నమ్మిన సాబన్న రూ.12 వేలు అతడికి ఇచ్చాడు. జూబ్లీహిల్స్‌లోని ఓ ఇంటి వద్ద ఆగి ఫ్రిడ్జి గురించి ఇంటి యజమానితో మాట్లాడి వస్తానని చెప్పి అక్కడి నుంచి ఉడాయించాడు. మోసపోయానని గుర్తించిన బాధితుడు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

17 పబ్‌లపై కేసులు

మాదాపూర్, సెప్టెంబర్ 28: ఐటీ కారిడార్‌లో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పలు పబ్‌లపై సైబరాబాద్ పోలీసులు దాడులు చేసి .. 17పై కేసులు నమోదు చేసినట్లు మాదాపూర్ డీసీపీ వినీత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాదాపూర్ జోన్ పరిధిలోని పలు పబ్‌లు నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో మ్యూజిక్ ప్లే చేయడం వల్ల చుట్టు పక్కల నివాసితులు ఫిర్యాదులు చేశారు. మాదాపూర్ జోన్ పోలీసులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో కలిసి సంయుక్తంగా ఐటీ కారిడార్‌లోని పబ్‌లపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 17 పబ్‌లు లైసెన్స్ లేకుండా , అధిక శబ్దంతో కాలుష్యానికి పాల్పడుతున్నట్లు గుర్తించి.. వాటిపై ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్ట్ 1986 యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసినట్లు డీసీపీ వినీత్ తెలిపారు. పబ్ మ్యూజిక్ సిస్టమ్‌లను సీజ్ చేశారు.

సమాచార కమిషనర్లను నియమించాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 28(నమస్తే తెలంగాణ): వెంటనే సమాచార ప్రధాన కమిషనర్, కమిషనర్లను నియమించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన.. సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఏడాదిన్నరగా కమిషనర్లు లేకపోవడంతో సుమారు 15వేల ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రజలు సమాచారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. 15 రోజుల్లోగా నియమిస్తామని జూలై 5న హైకోర్టుకు చెప్పిన సర్కారు, రెండున్నర నెలలు దాటినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి సత్వరమే కమిషనర్లను నియమించాలన్నారు.

తల్లీకొడుకుల ఆత్మహత్య

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 28: తల్లీకొడుకులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పార్శిగుట్ట న్యూఅశోక్‌నగర్‌లో ఉండే నంపరి జయలక్ష్మి అలియాస్ బాల మణి (63) భర్త మృతి చెందడంతో కొడుకు నంపరి రవికాంత్ (36)తో కలిసి ఉంటోంది. రవికాంత్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. వారు శనివారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఇరుగు పొరుగు వారు గమనించి డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

భవనంపై నుండి పడి బాలుడికి గాయాలు

దుండిగల్, సెప్టెంబర్ 28: నిర్మాణంలో ఉన్న ఓ భవనంపై నుంచి కిందపడిన 8 ఏండ్ల బాలుడికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. .దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీలో వెంకట్‌రెడ్డి అనే బిల్డర్ నిర్మిస్తున్న బహుళ అంతస్తులో మహారాష్ట్రకు చెందిన అసముద్దీన్ తన కుటుంబంతో కలిసి అక్కడే ఉంటూ వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. శనివారం ఉదయం తన 8 ఏండ్ల కొడుకు భవనం మొదటి అంతస్తులో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. తీవ్రగాయాలు కావడంతో స్థానికులు హుటాహుటిన సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

కాగా ఈ సంఘటనపై బాధితులెవ్వరూ ఫిర్యాదు చేయకపోవడంతో ఎలాంటి కేసు నమోదు కాలేదని పోలీసులు చెబుతున్నారు.

చార్జింగ్ పెట్టగా.. పేలిన ఎలక్ట్రిక్ బైక్

దుండిగల్, సెప్టెంబర్ 28 : చార్జింగ్ ఓవర్‌లోడ్ అయి ఎలక్ట్రిల్ బైక్ పేలి..మంటలు ఎగిసిపడి మెడికల్ షాప్ దగ్ధమైంది. ఈ సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సూరారం చౌరస్తా నుంచి విలేజ్‌కి వెళ్లే దారిలో ఆదిత్య మెడికల్ షాప్‌ను కోళ శ్రీకాంత్‌తో పాటు మరో ఇద్దరు నిర్వహిస్తున్నారు. అయితే హోండెలివరీ కోసం ఎలక్ట్రిక్ బైక్‌ను వాడుతున్నారు. షాపు ముందు బైక్‌కు చార్జింగ్ పెట్టారు. ఒక్కసారిగా చార్జింగ్ పేలి మంటలు ఎగిసిపడ్డాయి. షాపుముందే ప్రమాదం జరగడంతో మంటలు మెడికల్‌షాపులోకి ఎగిసిపడి.. షాపులో ఉన్న మందులు, ఫర్నిచర్, ఏసీలు, ఫ్రిజ్, వంటి పరికరాలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న జీడిమెట్ల ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మెడికల్ షాపులో ఎగిసిపడుతున్న మంటలు

బెయిల్ ఇవ్వడానికి వచ్చి.. డ్రైనేజీ కాల్వలో పడి వ్యక్తి మృతి

బాలానగర్, సెప్టెంబర్ 28 : జైలులో ఉన్న స్నేహితుడికి బెయిల్ ఇవ్వడానికి వచ్చిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు డ్రైనేజీ కాల్వలో పడి మృతి చెందాడు. ఈ ఘటన కేపీహెచ్‌బీకాలనీ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా రాయపట్నంకు చెందిన కె. కొండయ్య(35), శివదాసు అచ్యుతరావు, బిజ్జగాని సుగుణరాజులు శుక్రవారం ఉదయం జైలులో ఉన్న అశోక్‌కు బెయిల్ ఇవ్వడానికి కోర్టుకు హాజరయ్యారు. కోర్టు వద్ద లాయర్‌ను కలువగా.. అతను సోమవారం రావాలని వారికి సూచించాడు. అదే సమయంలో కొండయ్యకు బాత్‌రూం రాగా..వాటర్ బాటిల్ తీసుకొని నాలావైపు వెళ్లాడు. అయితే నాలాను గమనించని కొండయ్య అందులో పడిపోయాడు. ఎంతకీ రాకపోవడంతో స్నేహితులు కొండయ్యకు ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్ అని వచ్చింది. పరిసర ప్రాంతాల్లో గాలించినా ఫలితం లేదు. శనివారం ఉదయం డ్రైనేజీ నాలాలో కొండయ్య మృతదేహం తేలడంతో గుర్తించిన స్నేహితులు డయల్ 100కు సమాచారం అందించారు. వెంటనే కేపీహెచ్‌బీకాలనీ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.50 లక్షల హవాలా నగదు స్వాధీనం

సుల్తాన్‌బజార్, సెప్టెంబర్ 28 : పోలీసుల తనిఖీల్లో రూ.50లక్షల హవాల నగదు పట్టుబడింది. ఈ ఘటన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి బొగ్గులకుంటలోని సభా కేఫ్ ప్రాంతంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో అబిడ్స్ వైపు వెళ్తున్న స్కూటర్(టీఎస్ 10 ఎఫ్‌ఈ 2442)ను ఆపి తనిఖీ చేయగా జ్యూట్ బ్యాగ్ కనిపించింది. దాన్ని తెరిచి చూడగా రూ.500 నోట్ల కట్టలతో రూ.50 లక్షలు ఉన్నట్లు గుర్తించారు. వాటికి సంబంధించిన పత్రాలు లేకపోవడంతో నగదును, తీసుకువెళ్తున్న వ్యక్తిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అతను సికింద్రాబాద్‌లో ఆనంద్ బజార్ టెక్స్‌టైల్ వ్యాపారం నిర్వహిస్తున్న బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌కు చెందిన అమిత్ సిర్వాణీగా గుర్తించారు. నగదుతో పాటు దేవీ జ్యువెలర్స్ బ్యాగును స్వాధీనం చేసుకొని ఆదాయపు పన్ను డైరెక్టర్‌కు సమర్పించినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న రూ.50 లక్షల హవాల నగదు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం
★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

కేరళ మహం మాంత్రికుడు
★ కేరళ మహం మంత్రికుడు స్త్రీ పురుష వశీకరణ స్పెషలిస్ట్ పండిత్ విశ్వరాజ్ : భార్యాభర్తల కలహాలు, శత్రు నాశనం, ప్రేమ సమస్యలు & మీ ఎటువంటి సమస్యలకైనా 5 గంటల్లో 100% పరిష్కారం. ఫోన్‌లో పరిష్కారం చేయగలరు. 8121931984. NT-334815

PEST CONTROL
★ ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-332645

GOLD FINANCE
★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108
★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

BUSINESS OFFER
★ మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373. NT-338751-All

TOURS & TRAVELS
★ మహాదేవ టూర్స్: 12/10 సోమనాథ్ + 3 జ్యోతిర్లింగాలు 8 క్షే; 06/11 కార్తీకంలో కాశీ యాత్ర 9 నిద్రలు; 25/11 రామేశ్వరం యాత్ర 25 క్షే; 16/11 కామాఖ్య యాత్ర 7 క్షే; 10/12 సిమ్లా, మనాలి + నవదేవీలు @ 9908844377. NT-336721

OLD AGE HOME
★ వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715. NT-331743
★ ఈశ్వర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీసెస్: 24/7 వృద్ధులకు, పేషెంట్లకు ఇంటిపనికి, వంటపనికి, పిల్లలను చూసుకోవడానికి (M/F) వర్కర్స్‌ను మీ ఇంటికి పంపించగలము. Ph: 8374551099, 8977641099. NT-331678

PLOT FOR SALE
★ నాగార్జునసాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం: రూ. 8,990/- DTCP అప్రూవల్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 5 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9014297729, 8919631310. NT-333139

PLOT FOR SALE
★ Yapral Near Durgamma Temple, 135 Sq.yds., East Face, Bore & Electricity is available. Plots Size: 30 x 41, 20 Ft. Road. Plz. Contact: 9849606836, 9100278027. NT-334809
★ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్ టౌన్, AIMSకు అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే॥క॥, ఆల్ డె॥, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9912357546. NT-336726
★ Nacharam to Mallapur Main Road 500 Yds., 1000 Yds. P/Yd: 75,000/- & 300, 500 Yds. Shankarhills, Nr. Vattinagullapally, Gachibowli ORR, P/Yd: 14,000/-. Ph: 9849055557. NT-338855

WANTED PLOTS
★ హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాములు, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720. NT-336725-All
★ రాజమండ్రి చుట్టుప్రక్కల కొంతమూరు, కొలమూరు, రాజానగరం, బొమ్మూరు (GPR), పాలచర్ల (SVL), దీవాన్‌చెరువు పిడింగోయ్యిలో పంచాయతీ అన్ని లేఔట్‌లలో స్థలాలు కొనబడును. Ph: 9030100536. NT-334820

LAND FOR SALE
★ నల్లగొండ జిల్లా, చౌటుప్పల్ (మం) దగ్గర మెయిన్ రోడ్ ఫేస్ 90 ఎకరాల వ్యవసాయ భూమి ప్లాట్లు చేయడానికి అమ్మబడును. ఎకరం 1.50 లక్షలు. Cell: 9885486456. NT-338770
★ NSP ఫామ్ ల్యాండ్ 800/- రూ. గజం 8,45,000/- రూ. 1064 గజాలు తీసుకుంటే 12 సం॥లకుఒక కోటి రూ. వస్తుంది. సంప్రదించండి: 9014561287. NT-98609

FLAT FOR SALE
★ Moosapet Anjaneya Nagar, Rd.No. 9, GHMC Permission 2 B/R Dlx. E/F: 1080 & N/F: 1000 Sft. for Sale. Ph: 8463940767, 9440382528, 8801307158. NT-334816
★ Jeedimetla, TSIIC Colony, shapur Rd. New 2 & 3 BHK, 1000 - 1550 Sft. @ 5,500/- per Sft., Gym, Party Area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-334818
★ Neredmet Near Ramakrishna Puram MMTS Rly. Stn. 2 & 3 BHK Dlx. flats with Occupancy Certificate, No GST, Community of 75 Flats. Ph: 9849529518, 9440148865. NT-1308
★ Dilsukhnagar Chaitanyapuri 3 BHK 2150 Sft., 2 BHK 850 Sft., 24 hrs. Water, Lift, Generator, Under Construction.Ph: 9866208371, 9121868110. NT-98476
★ కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-338769

HOUSE FOR SALE
★ Yapral Near Durgamma Temple, Independent House, North Face, G+1, 135 Sq.yds., Fully Furnished, Negotiable. Cont: 9849606836, 9100278027. NT-334808
★ Telephone Clny., Road 4, Ramakrishnapuram, DSNR 200 Sq.yd., 1112 Sft., BLT Independent House, West Facing immediate Sale, Clear Title. 8142214644. NT-335071

WANTED
jobs Apply Now!
★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719
★ ప్రముఖ రియల్ ఎస్టేట